జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
శుక్రవారం, మే 22, 2026 పేజీలు :6








# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి కాంగ్రెస్ నేతల నివాళి



# రారెత్తిస్తున్న ఎండలు





వడదెబ్బలతో మృత్యువాత

ఉదయం 7 గంటల నుంచి ఉక్కపోత

చిరు వ్యాపారాలకు ఎండ దెబ్బ

ఎండలు రారెత్తిస్తున్నాయి.. దంచి కొడుతున్న ఎండలకు జిల్లాలో జనాలు మాడిపోతున్నారు. వడదెబ్బలతో మృత్యువాత పడుతున్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా తీవ్ర ఎండలతో జిల్లా అగ్నిగుండంగా కనిపిస్తోంది. ఉదయం 7 గంటల నుంచి ఉక్కపోత సూర్యుడు తన ప్రతాపం చూపిస్తున్నాడు. పొద్దున 10 గంటలకే జనాలు బయట కాలు పెట్టలేకపోతున్నారు. అత్యవసరం అయితే తప్ప రోడ్లపైకి జనాలు రావడం లేదు. వడగాల్పులకు తలుపులు మూసుకొని ఇండ్లలోనే కూలర్లు. ఫ్యాన్లు. ఏసీల ముందు ఉసూరుమంటున్నారు. ఇళ్లలో ఉన్నా భరించలేనంత వేడి ఉక్కపోతలతో అల్లాడిపోతున్నారు. జిల్లా కేంద్రంలో ఎప్పుడూ రద్దీగా ఉండే మార్కెట్, పెద్ద బజార్, చేనేత చౌక్, వెంకంపేట, గోపాల్ నగర్, గాంధీచౌక్, అంబేద్కర్ చౌరస్తా ప్రాంతాలు వెలవెలబోతున్నాయి. వివిధ ప్రాంతాలకు బస్సుల ద్వారా వెళ్లేవారు ఉదయం, సాయంత్రం వేళల్లోనే ప్రయాణాలు చేయడానికి సిద్ధపడడంతో మధ్యాహ్నం వేళల్లో బస్‌స్టేషన్లు జనసంచారం లేక నిర్మానుష్యంగానే కనిపిస్తున్నాయి. సిరిసిల్ల, వేములవాడ పట్టణాలతో పాటు మండల కేంద్రాల్లో మధ్యాహ్నం వేళల్లో రోడ్లన్నీ కర్ఫ్యూ విధించినట్లుగానే

# కంటైనర్ లారీకి మంటలు.. దగ్ధమైన 8 కొత్త కార్లు

రోడ్డుపై ప్రయాణిస్తున్న ఓ కంటైనర్ లారీలో ఒక్కసారిగా మంటలు చెలరేగి, అందులో తరలిస్తున్న 8 కొత్త కార్లు దగ్ధమయ్యాయి. ఈ ఘటన మెదక్ జిల్లా తూప్రాన్ శివారులోని 44వ జాతీయ రహదారిపై గురువారం మధ్యాహ్నం జరిగింది. నాగ్‌పుర్ నుంచి ఏపీలోని కాకినాడకు వాహనాలను తరలిస్తుండగా తూప్రాన్ శివారులోని నాగులపల్లి చౌరస్తా వద్దకు రాగానే కంటైనర్‌లో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. గమనించిన డ్రైవర్ నాదీమ్ వెంటనే అప్రమత్తమై వాహనాన్ని హైవే పక్కకు నిలిపివేసి కిందికి దూకడంతో ప్రాణాలతో బయటపడ్డాడు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. అప్పటికే అందులో ఉన్న కార్లు పూర్తిగా దగ్ధమయ్యాయి.



# ధాన్యం కొనుగోళ్లలో సమస్యలు పరిష్కరిస్తాం

## పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

: రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో వరి రైతులు ఎవరూ అధైర్య పడవద్దని భరోసా కల్పించారు. ఈరోజు(గురువారం) కూసుమంచి మండలం పాలేరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడారు.
ట్రాన్స్‌పోర్ట్, హమాలీల విషయంలో కొంత ఇబ్బంది ఉందని చెప్పుకొచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా తిరిగి ఆ సమస్యను ప్రభుత్వం పరిష్కారింస్తోందని పేర్కొన్నారు. యాసంగిలో 85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తమ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వెల్లడించారు. బిహార్, పశ్చిమబెంగాల్ నుంచి ఎక్కువగా హమాలీలు తెలంగాణకు వస్తారని చెప్పుకొచ్చారు. ఇటీవలే పశ్చిమబెంగాల్‌లో ఎన్నికలు జరగడం వల్ల హమాలీల కొరత ఏర్పడిందని తెలిపారు. కేవలం ధాన్యం తరలించడానికి లారీలు, డీసీఎంలు ఏర్పాటు చేయాలని అన్నిజిల్లాల కలెక్టర్‌లకు మంత్రి ఉత్తమ్ ఆదేశాలు జారీచేశారు.



# తారెత్తిస్తున్న ఎండలు..

నిపిస్తున్నాయి.

చిరు వ్యాపారాలకు ఎండ దెబ్బ

పట్టణాల్లో చిరు వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారు. రోడ్డు పక్కన చిన్నచిన్న దుకాణాలు ఏర్పాటు చేసుకొని అమ్మకాలు జరుపుతూ ఉపాధి పొందుతున్న వారికి ఎండవేడికి జనాలు రాకపోవడంతో ఆవేదన చెందుతున్నారు. మరోవైపు సమ్మర్ సీజనల్ వ్యాపారంగా ఉండే జ్యూస్ సెంటర్లు, కొబ్బరి బోండాలు, ఐస్‌క్రీమ్ సెంటర్లకు ఎండ వేడితో జనాలు రాకపోవడంతో దుకాణాలు నవడంలేదని వాపోతున్నారు. సాధారణ ఎండలు ఉంటే జనం బయట రావడం అదే సమయంలో కాస్త ఊరట చెందడానికి చల్లని పానీయాల వైపు చూస్తారని నిర్వాహకులు చెబుతున్నారు. ఎండవేడి ఎక్కువగా ఉండడంతో ఎవరు రావడంలేదని సాయంత్రం వేళల్లోనే వ్యాపారాలు నడుస్తున్నాయని చెబుతున్నారు.

ముందు జాగ్రత్తలు పాటించాలి

వేసవి తీవ్రత ఎక్కువగా ఉండడంతో వడదెబ్బ బారినపడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. వడదెబ్బ నుంచి రక్షించుకోవడానికి ప్రతి ఒక్కరు ముందు జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు. తలనొప్పి, కండరాలు పట్టేయడం, వికారం, కళుకల తిరగడం, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. ప్రతిరోజు 5 నుంచి 6 లీటర్ల నీటిని తాగాలని, మజ్జిగ, నిమ్మరసం, పండ్ల రసాలు తాగడం చేయాలని సూచిస్తున్నారు. ద్విచక్ర వాహనాలపైన వెళ్లేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, చిన్నపిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు ఎండలో ప్రయాణం చేయకపోవడం మంచిదని, తప్పని పరిస్థితుల్లో వెళ్లాల్సి వస్తే గొడుగు పట్టుకుని వెళ్లాలని చెబుతున్నారు. వడదెబ్బ తగిలితే ఓఆర్ఎస్ పొడిని సాగించాలని, అందుబాటులో లేకుంటే ఉప్పు లేదా చక్కెర కలుపుకొని తాగాలని, అపస్మారక స్థితిలోకి వెళ్తే నీరు తాగించకుండా వీలైనంత త్వరగా ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స అందించాలని వైద్యులు సూచిస్తున్నారు.

# కులగణనపై సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం

## కులగణన 75 సంవత్సరాల బీసీల ఆకాంక్ష

నారాయణపేట ప్రతినిధి మే 21 (ప్రజా జ్యోతి)

నారాయణ పేట జిల్లా బీసీ జాగృతి సేన జిల్లా అధ్యక్షులు ఎడ్ల కుర్మయ్య ఆధ్వర్యం లో అంబేద్కర్ భవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో బీసీ జాగృతి సేన తెలంగాణ రాష్ట్రం ఉపాధ్యక్షులు వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ జన గణన లో భాగంగా కులాల లెక్కింపు చే యకూడదని సుప్రీం కోర్ట్ కు వెళ్లినవారి కి జస్టిస్ సూర్య కాంత్ తీర్పు చెంప పెట్టని అన్నారు.దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు చరిత్రాత్మక వెలువరించిందని ఈ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోనీ ధర్మసనం తీర్పు వెనుకబడిన కులాల ప్రజలు 75 సంవత్సరాల ఆకాంక్ష ప్రతిరూపమని అన్నాడు.తర్వాత జిల్లా అధ్యక్షులు ఎడ్ల కుర్మయ్య మాట్లాడుతూ కులగణన నిర్వహణకు సుప్రీంకోర్ట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం సామాజిక న్యాయ సాధనలో చరిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. రిజర్వేషన్లపై విధించిన 50 శాతం సీలింగ్ విధానాన్నీ కూడా ఎత్తివేయాలని., ఎంపికలో క్రిమిలేయర్ విధానాన్ని కూడా ఎత్తివేయాలని



అలాగే వెనకబడిన వర్గాల అభ్యున్నతకు కులగణన దోహదపడుతుందని అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలస్యం చేయకుండా పారదర్శకంగా కులగణన చేపట్టి చట్టసభలలో రిజర్వేషన్లు కల్పించాకే, పార్లమెంటు, అసెంబ్లీ స్థానాలను పెంచాలనిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా బీసీ జాగృతి సేన ఉపాధ్యక్షులు గణేష్ ,నర్సింలు, నవీన్, కాశి తదితరులు పాల్గొన్నారు.

26

# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి కాంగ్రెస్ నేతల నివాళి

మహమ్మదాబాద్, మే 21 ( ప్రజా జ్యోతి ) మహమ్మదాబాద్ మండల కేంద్రంలో స్వర్గీయ మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ టెలికమ్యూనికేషన్, కంప్యూటర్ టెక్నాలజీ, విద్యా రంగాల్లో రాజీవ్ గాంధీ చేసిన సేవలు దేశానికి చిరస్మరణీయమని కొనియాడారు. ఓటు హక్కు వయస్సును 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించి యువతకు ప్రజాస్వామ్యంలో భాగస్వామ్యం కల్పించారని పేర్కొన్నారు. యువతకు మంచి నాయకులను ఎన్నుకునే అవకాశం కల్పించిన దూరదృష్టి గల నాయకుడిగా రాజీవ్ గాంధీని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఎం నారాయణ, గ్రామ సర్పంచ్ రామాలాల్, డీసీసీ సభ్యుడు అనంతయ్య, మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా, బీసీ సెల్ అధ్యక్షుడు ముకుందం, ఉపసర్పంచ్ పవన్ కుమార్, మాజీ ఎంపీటీసీ వెంకట్, రాములు, వేణుగౌడ్, నర్సిములు, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు ఇషా బాస్రవి, రహీమ్, వార్డు సభ్యులు శ్రీనివాస్, అశోక్, గోపాల్, లక్ష్మీకాంత్ రెడ్డి, శ్రీనయ్య గౌడ్, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# మిల్లర్లు ధాన్యం దించుకోవాలి.

ఆత్మకూర్ మే 21

మండల కేంద్రంలో ఉన్నటువంటి రైస్ మిల్లులు ధాన్యం దించుకోకుంటే . మిల్లులను సీజ్ చేస్తామని. తహసిల్దార్ జె కే మోహన్ రైస్ మిల్లర్లను హెచ్చరించారు . పట్టణ కేంద్రంలోని ఐదు రైస్ మిల్లులను డిటి ప్రసాద్ ఆర్ ఐ శ్రీశైలం రెవెన్యూ సిబ్బందితో కలిసి బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ . జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశాల మేరకు మిల్లులను సందర్శిస్తున్నామని ఆయన తెలిపారు . వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం పూర్తిగా ఈజితడిసిపోయే అవకాశం ఉందన్నారు . మిల్లర్లకు వచ్చిన లారీలను తక్షణమే దింపుకొని తిరిగి కొనుగోలు కేంద్రాల వద్దకు పంపే విధంగా చూడాలని ఆయన సూచించారు . మండల కేంద్రంలో కొన్ని రైస్ మిల్లులు కేఎన్ఎం ధాన్యాన్ని దింపుకోమని ఆర్ఎన్ఆర్ ధాన్యాన్ని మాత్రమే దింపుకుంటున్నారని . వచ్చిన లారీలను వెనక్కు పంపుతున్నారని . అలాంటి చర్యలకు పాల్పడితే రైస్ మిల్లులను సీజ్ చేస్తామని. తాసిల్దార్ హెచ్చరించారు. అదేవిధంగా ట్రాన్స్పోర్ట్స్ ఏజెన్సీ కూడా ఎక్కువ లారీలను కొనుగోలు కేంద్రాల వద్దకు పంపాలని తాసిల్దార్ కోరారు.

# పోక్సో బాధితులకు ఒకేచోట అన్ని సేవలు అందించడమే భరోసా కేంద్రం ప్రధాన లక్ష్యం

**రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి**
**భరోసా కేంద్రం, వ్యాయామశాల ఘనంగా ప్రారంభం**

**వనపర్తి, మే,21**

పోక్సో బాధితులకు ఒకేచోట అన్ని సేవలు అందించడమే భరోసా కేంద్రం ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి అన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ భవనాల్లోనే కొనసాగాలనే లక్ష్యంతో, వనపర్తి జిల్లా కేంద్రంలో అద్దె భవనంలో కొనసాగుతున్న భరోసా కేంద్రాన్ని తెలంగాణ ఉమెన్స్ సేఫ్టీ వింగ్ డీజీపీ చారు సిన్హా ఆదేశాల మేరకు, వనపర్తి జిల్లా ఎస్పీ సునీత రెడ్డి ప్రత్యేక చొరవతో ఉమెన్ సేఫ్టీవింగ్, కలెక్టర్ నిధులతో వనపర్తి డీఎస్పీ కార్యాలయం పక్కన ఉన్న పోలీసు అధికారుల పాత నివాస భవనాన్ని పూర్తిగా మరమ్మత్తులు చేయించి భరోసా కేంద్రాన్ని, జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ మరియు వసంతి ఫౌండేషన్ స్వచ్ఛంద సేవ సంస్థ అధినేత అజయ్ రాయుడు సహకారంతో ఏర్పాటు చేసిన వ్యాయామశాల (జిమ్) ను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జోగులాంబ జోన్-7 డీఐజీ శ్రీ ఎల్.ఎస్. చౌహాన్,వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ సునీత రెడ్డి,అదనపు ఎస్పీ రాజేష్ మీనా ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు మాట్లాడుతూ మహిళలు మరియు చిన్నారులకు భద్రత, న్యాయం, మానసిక భరోసా కల్పించడమే భరోసా కేంద్రాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. పోక్సో, లైంగిక దాడులు, వేధింపుల కేసుల బాధితులకు తదుపరి మానసిక క్షోభ కలగకుండా, వారి గోప్యతను కాపాడుతూ తక్షణ సహాయం అందించేందుకు తెలంగాణ పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. బాధితులకు ఒకే చోట వైద్య సహాయం, చట్టపరమైన సేవలు, మానసిక కౌన్సెలింగ్, రక్షణ, పునరావాసం వంటి అన్ని సేవలు అందించే విధంగా రాష్ట్రవ్యాప్తంగా ఈ కేంద్రాలను విస్తరిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తమ అలవాట్లను మార్చుకుని ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు."హెల్త్ ఈజ్ వెల్త్" అని పేర్కొంటూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని పిలుపునిచ్చారు. పాత ప్రభుత్వ భవనాలను పునరుద్ధరించి వినియోగించడం మంచి పరిపాలనా విధానమని అన్నారు.

ప్రతి ఒక్కరూ ఆరోగ్యం, శారీరక దారుఢ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి: వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ.. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక క్రీడా వారోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న క్రీడా కార్యక్రమాలు యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తున్నాయని అన్నారు. శారీరక దారుఢ్యం ఆరోగ్యానికి ఎంతో అవసరమని పేర్కొంటూ యువత వ్యాయామం, క్రీడలపై దృష్టి పెట్టాలని సూచించారు. నల్లచెరువు మినీ ట్యాంక్‌బండ్ వద్ద రెండు జిమ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

తెలంగాణ భరోసా కేంద్రాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయి : జోగులాంబ జోన్-7 డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్

ఈ సందర్భంగా డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్ గారు మాట్లాడుతూ పోక్సో కేసుల బాధితులకు ఒకే చోట న్యాయ సహాయం, మానసిక భరోసా, వైద్య సేవలు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం 2018లో భరోసా కేంద్రాలను ప్రారంభించిందన్నారు.తెలంగాణ భరోసా కేంద్రాలు ఇతర రాష్ట్రాలకుమార్గదర్శకమన్నారు.ఈ విధానం దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొంటూ, బాధితుల వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతూ వారికి అవసరమైన సహాయం అందించడం భరోసా కేంద్రాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. జిల్లా కలెక్టర్ సహకారంతో ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో జిమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, పోలీసులు మరియు యువత శారీరక దారుఢ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.

బాధితులకు వైద్యం, కౌన్సెలింగ్, న్యాయ సహాయం ఒకేచోటే : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ భరోసా కేంద్రాల ద్వారా బాధితులకు ఒకే వేదికపై వైద్యం, చట్టపరమైన సహాయం, మానసిక కౌన్సెలింగ్, పునరావాస సేవలు అందుతున్నాయని తెలిపారు. దీంతో బాధితులు పోలీస్ స్టేషన్లు, ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా సమగ్ర సేవలు పొందగలుగుతున్నారని పేర్కొన్నారు. జిమ్ సెంటర్‌ను పోలీసులు, యువత సద్వినియోగం చేసుకోవాలనిసూచించారు.



# పిడిఎస్ బియ్యం పట్టివేత






అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి)మే 21:
కోదండపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ ఎస్.తరుణ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన తనిఖీలలో అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని పోలీసులుపట్టుకున్నారు.తేదీ 20.05.2026 రోజున పోలీస్ కానిస్టేబుల్ వి.మహేష్ కుమార్ పిసి-962 మరియు పీసీ 1041 ఎస్.నాగరాజు బ్లూ కోట్ డ్యూటీలో భాగంగా శాసనూల్ మరియు షేక్‌పల్లి గ్రామాలలో విధులునిర్వహించుచుండగా,సాయంత్రం సుమారు 05:30 గంటల సమయంలో శాసనూల్ గ్రామ బస్టాండ్ సమీపంలో ఒక అశోక్ లేలాండ్ ఆటో నం. టీఎస్15 యు ఎఫ్1464 అనుమానాస్పదంగా కనిపించింది.పోలీసులను గమనించిన డ్రైవర్ తప్పించుకునేందుకు ప్రయత్నించడంతో వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు.తనిఖీలలో ఆటోలో 10 సంచుల్లో తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు సరఫరా చేసే పీడీఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. సంబంధిత అనుమతి పత్రాలు అడగగా వాహనంలో ఉన్న వ్యక్తులు ఎలాంటి పత్రాలు చూపించలేకపోయారు. విచారణలో వారు ప్రజల వద్ద తక్కువ ధరకు పీడీఎస్ బియ్యం సేకరించి,కొండేరు గ్రామానికి చెందిన తిరుమల అనే వ్యక్తికి అక్రమంగావిక్రయించేందుకు తరలిస్తున్నట్లు ఒప్పుకున్నారు.
“”పట్టుబడిన వ్యక్తులు1.నరేందర్ స/శీ కురుమన్న,వయసు 18 సంవత్సరాలు,వృత్తి డ్రైవర్,నివాసం గద్వాల.2.పరుశురాముడు స/శీ మాల్దకల్,వయసు 24 సంవత్సరాలు,నివాసం గద్వాల.పోలీసులు అశోక్ లేలాండ్ ఆటోతో పాటు సుమారు 4 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని,కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని కోదండపురం ఎస్సై తరుణ్ కుమార్ రెడ్డి తెలిపారు.

## ఉపాధి హామీ పనులు సద్వినియోగం చేసుకోవాలి

### సర్పంచ్ మాదగౌని కవిత ప్రభంజన్ గౌడ్



**చిన్నంబావి, మే 21 (ప్రజాజ్యోతి)**
చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయిపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మాదగౌని కవిత ప్రభంజన్ గౌడ్ కోరారు. ఎండల తీవ్రత దృష్ట్యా కూలీలు ఉదయం వేళల్లోనే పనులకు హాజరై, ఉదయం 10 గంటలలోపు పనులు పూర్తి చేసుకోవాలని
సూచించారు.అర్హులైన ప్రతి కూలీకి ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆమె తెలిపారు. పని ప్రదేశాల్లో త్రాగునీరు, నీడ వంటి మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. హాజరు వివరాలు, పనుల కొలతలు కచ్చితంగా నమోదు చేయాలని ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆరేపల్లి మాధవి మాధవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మోహన్ రెడ్డి, నాయకులు తారాచంద్, దర్గయ్య, పావని కవీందర్ గౌడ్, మహేశ్వరమ్మ సత్యరెడ్డి, రామన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులకు ముందుకు రావాలి

### సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధిద్దాం గుడ్డ సంచులను వాడుదాం జాతీయ హరిత దళం జిల్లా కోఆర్డినేటర్ హెచ్ భాను ప్రకాష్



**నారాయణపేట ప్రతినిధి మే 21 (ప్రజా జ్యోతి)**
గురువారం రోజు సమ్మర్ క్యాంపులో జాతీయ హరిత దళం నారాయణపేట జిల్లా ఆధ్వర్యంలో పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్నపొర్ల లో పర్యావరణ విద్యపై అవగాహన కార్యక్రమం నిర్వహించినాము
ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పర్యావరణ విద్యపై అవగాహన చిత్రలేఖన పాటలు నిర్వహించడం జరిగింది
ఈ సందర్భంగా జాతీయ హరిత దళం జిల్లా కోఆర్డినేటర్ హెచ్ భాను ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులు పర్యావరణ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలి భూమిపై ఎన్నో రకమైనటువంటి కాలుష్యాలు ఉంటాయి . వాటిలో వాయు కాలుష్యం వల్ల ప్రజలకు అస్తమా ఊపిరితిత్తులు ఆమ్ల వర్షము ఏర్పడను జల కాలుష్యం వల్ల తాగునీటి కొరత చేపలు చనిపోవడం అడవులను నరికి వేయడం వల్ల వర్షాలు తగ్గి మానవులకు జంతువులకు ఎంతో నష్టం ఏర్పడుతుందని సింగిల్ కవర్లు ప్లాస్టిక్ బాటిల్ వల్ల భూమిలో 400వందల సంవత్సరాలు కరగకుండా ఉండడం వల్ల జంతువులు చనిపోతాయని గ్లోబల్ వార్నింగ్ వార్మింగ్ వల్ల భూమి వేడెక్కడం జరుగుతుందని కావున మనమందరము ప్రతి ఇంటికి చెట్టు నాటి సంరక్షించి పర్యావరణాన్ని కాపాడాలని తెలియజేశారు
చిత్రలేఖ పోటీలలో ప్రథమ బహుమతి ఎం కీర్తన ద్వితీయ బహుమతి జి దివ్య తృతీయ బహుమతి లక్ష్మి గెలుపొందినారు వారికి బహుమతులు మరియు ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల సమ్మర్ క్యాంప్ ఇంచార్జ్ తిరుపతి డ్రాయింగ్ మాస్టర్ లక్ష్మణ్ సమ్మర్ క్యాంప్ వాలంటరీస్ రాజ్ కుమార్ మారుతి అంబాదాస్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు



కల్వకుర్తి, మే 21 (ప్రజా జ్యోతి):
తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ పుట్టిన రోజు వేడుకలను కల్వకుర్తి నియోజక వర్గం లోని అన్ని మండలలో బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు కల్వకుర్తి పట్టణంలోని మహబూబ్నగర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఫుడ్ కమిషన్ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి నీ శాలువాతో సన్మానించి కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేశారు. అనంతరం బాణా సంచాలు కలుస్తూ కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అభిమానులు ఆయనను మర్యాద పూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో,మున్సిపల్ మాజీ చైర్మన్ లు శ్రీశైలం, ఎడ్మ సత్యం,మాజీ జెడ్పీటీసి దశరథ్ నాయక్,మాజీ సర్పంచ్ లక్ష్మి నరసింహా రెడ్డి, కార్మిక నాయకులు సూర్యప్రకాష్ రావు, మధు,సర్పంచ్ కృష్ణ రెడ్డి వివిధ గ్రామాల సర్పంచ్ లు ఉప సర్పంచ్ లు వార్డ్ సభ్యులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

### కాంగ్రెస్ నాయకుల నివాళులు



కల్వకుర్తి, మే 21 (ప్రజా జ్యోతి ) : భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఈ దేశానికి టెలికమ్యూనికేషన్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగాన్ని పరిచయం చేసి, ఆధునిక భారత్ కు పునాది వేసిన దార్శనికుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడంలో ఆయన ఎంతో కృషి చేశారన్నారు. అలాగే ఓటు హక్కు వయోపరిమితిని 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలకు తగ్గించడం ద్వారా దేశంలో యువశక్తికి రాజకీయ ప్రాధాన్యతను పెంచిన మహానేత అని గుర్తుచేశారు. దేశ ప్రధానిగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలను పథకాలను అమలు పరిచిన ఘనత ఆయనకే దక్కుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ పసుల సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుస్తకాల రాహుల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఖలీల్, కౌన్సిలర్లు రాజేష్ కుమార్, కోడెల గణేష్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ ఆంజనేయులు,మాజీ సర్పంచ్ దామోదర్ గౌడ్,నాయకులు సోఫి,నాని యాదవ్, ఆరిఫ్, అజీమ్, దున్న భాస్కర్,పడకంటి వెంకటేష్, దున్న సురేష్, మహేష్, కుమార్, తదితరులు పాల్గొన్నారు

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై నేడు జిల్లా స్థాయి సమీక్ష

మహబూబ్‌నగర్, మే 21 ( ప్రజా జ్యోతి బ్యూరో ) ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి సమావేశాన్ని నేడు (మే 22న) ఉదయం 10:30 గంటలకు మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు.
ఈ సమావేశంలో జిల్లా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొననున్నట్లు వెల్లడించారు.
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలు, వివిధ శాఖల పనితీరు, లక్ష్యాల సాధనపై సమావేశంలో సమీక్ష నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

## ఆసరా పింఛన్లకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలి

**కల్వకుర్తి మున్సిపాలిటీ 18వ వార్డు కౌన్సిలర్ నాజియా మక్బూల్...**



కల్వకుర్తి, మే 21 (ప్రజా జ్యోతి )
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేయనున్న ఆసరా పింఛన్లకు కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో అర్హులైన వృద్ధులు, వితంతులు,వికలాంగులు తమ యొక్క ఆధార్ కార్డు,రేషన్ కార్డు సదరన్ సర్టిఫికెట్ లతో ఈనెల 30వ తేదీ లోపు మున్సిపాలిటీ కార్యాలయంలో నేరుగా దరఖాస్తు చేసుకోవాలని కల్వకుర్తి మున్సిపాలిటీ 18వ వార్డు కౌన్సిలర్ నాజియా మక్బూల్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.మరింత సమాచారం కోసం 9000022244 నంబర్ పై సంప్రదించాలని ఈ సందర్భంగా మున్సిపాలిటీ కౌన్సిలర్ నాజియా మక్బూల్ కోరారు.

# తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వమే గుర్తింపు ఇచ్చింది

## : నాచ శ్రీనివాస్ యాదవ్

మహబూబ్‌నగర్, మే 21 ( ప్రజా జ్యోతి బ్యూరో ) తెలంగాణ ఉద్యమకారుల సంఘం మహబూబ్‌నగర్ జిల్లా కో-కన్వీనర్‌గా నాచ శ్రీనివాస్ యాదవ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు పిడమర్తి రవికుమార్ ఆధ్వర్యంలో ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా నాచ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, ఎన్నో ఉద్యమాలు, త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. తెలంగాణ సాధనలో అప్పటి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. 2014 నుంచి గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉద్యమకారులను నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉద్యమకారుల కమిటీ ఏర్పాటు చేసి, వారికి గుర్తింపు కల్పించే చర్యలు చేపట్టడం సంతోషకరమని అన్నారు. తనపై నమ్మకం ఉంచి జిల్లా కో-కన్వీనర్ బాధ్యతలు అప్పగించిన నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



ఉద్యమకారులందరినీ సమానంగా కలుపుకొని వెళ్లి, అందరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తానని చెప్పారు. జూన్ 21న రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉద్యమకారుల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# కల్వర్టును ఢీకొన్న కారు.. ఇద్దరికీ తీవ్ర గాయాలు



**చిన్నంబావి, మే 21 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల పరిధిలోని దగడపల్లి గ్రామ సమీపంలో శుక్రవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో చుక్కాయిపల్లి గ్రామానికి చెందిన మాజీ రెండవ వార్డు కౌన్సిలర్ రెడ్డి రమేష్ యాదవ్, ఆయన భార్య అనిత తీవ్రంగా గాయపడ్డారు. వనపర్తిలో ఓ కార్యక్రమానికి హాజరై స్వగ్రామమైన చుక్కాయిపల్లికి కారులో తిరుగు ప్రయాణమైన వస్తుండగా, దగడపల్లి సమీప మార్గంలో టీఎస్. 09 ఈఆర్ 7999 నంబర్ గల కారు అదుపుతప్పి కల్వర్టును ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు కారు నుజ్జునుజ్జయింది. ఈ ప్రమాదంలో రమేష్ యాదవ్‌కు తీవ్ర గాయాలు కాగా, ఆయన భార్య అనిత కారులో ఇరుక్కుపోయారు. స్థానికులు, 108 అంబులెన్స్ సిబ్బంది దాదాపు అర్ధ గంట పాటు శ్రమించి ఆమెను బయటకు తీశారు. ఇద్దరికీ కాలు విరగడంతో పాటు శరీరంపై తీవ్ర గాయాలైనట్లు తెలిసింది. సమాచారం అందుకున్న 108 సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకుని ప్రాథమిక చికిత్స అనంతరం వారిని వనపర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వేగంగా స్పందించిన ఈఎంటీ మేకల శ్రీధర్, పైలెట్ రాఘవేందర్ సేవలను స్థానికులు అభినందించారు.

# బడి ఈడు పిల్లలందరిని పాఠశాలలో చేర్పించాలి

కే టి దొడ్డి మే 21(ప్రజా జ్యోతి):జిల్లా పరిషత్ నందిన్నె ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎన్.విజయ భాస్కర్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, మదర్స్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ సమావేశంలో బడి ఈడు పిల్లలందరిని తప్పనిసరిగా పాఠశాలలో చేర్పించాలని సూచించారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీ-ప్రైమరీ పూర్తి చేసిన విద్యార్థులను సమీపంలోని ప్రాథమిక పాఠశాలల్లో ప్రవేశపెట్టాలని తెలియజేశారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు, అంగన్‌వాడీ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ప్రధానోపాధ్యాయులు సూచించారు. ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, మదర్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# కొండాపురం గ్రామపంచాయతీ కార్యదర్శిని విధుల నుండి తొలగించాలి

## -ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు జమ్మి చెడు కార్తీక్

కేటిదొడ్డి (ప్రజా జ్యోతి) మే 21: ఐఎఫ్ టి యు గద్వాల జిల్లా అధ్యక్షుడు జమ్మిచేడు కార్తీక్ పి.వై.ఎల్.గద్వాల జిల్లా అధ్యక్షుడు బీరెల్లి దానయ్య మాట్లాడుతూ..కేటి దొడ్డి మండలం కొండాపూర్ గ్రామంలో ఒక కార్మికుడిగా పని చేస్తు గ్రామ సెక్రెటరీ,సర్పంచ్ నీ రాజు జీతం అడిగినందుకే మానసిక ఒత్తిడికి గురి చేయడంతో సోమవారం రోజున ఆత్మహత్యకు పాల్పడడం జరిగింది అని. గురువారం కర్నూలు జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ హాస్పటల్ లో రాజును పరామర్శించి ఆరోగ్యం యోగక్షేమాలను అడిగి తెలుసుకోవడం జరిగింది.హాస్పటల్ వైద్యులతో మాట్లాడి రాజు ఆరోగ్యం గురించి ఆరా తీశారు.వైద్యులు తెలిపిన వివరాలు గడ్డి మందు తాగడం వల్ల కిడ్నీలపై లివర్ పై బరం పడింది లన్స్ పై అలాగే వివిధ భాగాలపై ప్రభావం జరుగుతుందని రోజు రోజుకు ఆరోగ్యం క్షీణిస్తుందని వారు తెలిపారు,వారం రోజులు గడిస్తే గాని చెప్పలేమని అన్నారు.కేటు దొడ్డి మండలం కొండాపురం గ్రామంకు చెందిన రోడ్డు కింద రాజు గత ఏడు సంవత్సరాలుగా గ్రామపంచాయతీ వర్కర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.గత నాలుగు నెలలుగా జీతాలుఇవ్వకపోవడంతో గ్రామ సెక్రటరీ శంషాద్ బేగం మరియు గ్రామ సర్పంచ్ పవన్ కుమార్‌ను పలుమార్లు అడిగినా ఎలాంటి సమాధానం ఇవ్వకుండా ఆయనను పనిలో నుండి తొలగించడం జరిగింది. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన రాజు గడ్డి మందు తాగిఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు.వెంటనే ఆయనను గద్వాల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ ద్వారా తరలించగా పరిస్థితి విషమంగా ఉండటంతో కర్నూల్ జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.కాబట్టి ఈ ఘటనపై జిల్లా కలెక్టర్,ఎంపీడీవో వెంటనే స్పందించి కొండాపురం గ్రామ సెక్రటరీ శంషాద్ బేగం మరియు సర్పంచ్ పవన్ కుమార్‌పై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘ నాయకులు గ్రామ ప్రజలు మరియు బాధిత కుటుంబ సభ్యులు కోరుతున్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలో కిడ్నీ రోగులకు డయాలసిస్ ఆరోగ్య సేవలు

**-ఒక సం.లో 10 మిషన్లతో 7306 డయాలసిస్ సేవలు**

**-మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ టి.ఉషారాణి**

నాగర్ కర్నూల్ : మే 21 (ప్రజా జ్యోతి)

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో "అపెక్స్ కిడ్నీ కేర్ సంస్థ" ద్వారా కిడ్నీ రోగులకు తప్పనిసరైన డయాలసిస్ సేవలు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అందుతున్నట్లు సూపరింటెండ్ డాక్టర్ టి.ఉషారాణి తెలిపారు. నాగర్ కర్నూల్ లో 2018 ఫిబ్రవరి నెలలో కిడ్నీ రోగులకు డయాలసిస్ సేవలు ప్రారంభమైనట్లు ఆమె తెలిపారు.ప్రస్తుతము 10 మిషన్లతో కూడిన బెడ్లు అందుబాటులో ఉన్నాయని,అందులో 9 నెగటివ్,ఒక మిషన్ తో కూడిన బెడ్ హెపటైటిస్-సి,హెపటైటిస్-బి పాజిటివ్ ఉన్నవారందరికి డయాలసిస్ అందిస్తున్నామని సృష్ట డయాలసిస్ సేవలు ఆసుపత్రిలో గది నెంబర్ 44 లో ఉ :6:00 గంటల నుండి రాత్రి 8:00 వరకు నిర్వహిస్తారని ఒక్కొక్క కిడ్నీ రోగి అవసరమైన వారానికి రెండు లేదా మూడుసార్లు డయాలసిస్ చేస్తున్నట్లు తెలిపారు. కిడ్నీ రోజులకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా డయాలసిస్ అందడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక పెన్షన్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతి రోజు 25 నుండి 30 మంది డయాలసిస్ సేవలు అందిస్తున్నామని ఒకరికి డయాలసిస్ చేయుటకు కనీసం నాలుగు గంటల సమయం పడుతుందని అధిక ఒత్తిడి,షుగర్ వ్యాధులు నియంత్రణలో ఉంచుకోవాలని సూచించారు. డయాలసిస్ రోగులు ఉప్పుతోపాటు నీటిని తాగడం నియంత్రణలో ఉండాలని వీరికి మెరుగైన ఆరోగ్య సేవలందించుటకు నెఫ్రాలజిస్ట్ ప్రొఫెసర్ డాక్టర్.షబానా అందుబాటులో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో నెఫ్రాలజిస్ట్ డాక్టర్ షబానా,సహాయ సంచాలకులు సీజే వసంత్ కుమార్,ఆర్.ఎం.ఓ లు డాక్టర్ ప్రశాంత్,డాక్టర్ రవి శంకర్,నర్సింగ్ సూపర్డెంట్ మంజుల,నర్సింగ్ అధికారి ఆనంద్,డయాలసిస్ కేంద్రం ఇన్చార్జ్ వినోద్,సిబ్బంది శ్రీశైలం,కృష్ణా,శ్రీకాంత్,విద్య, శిరీష,సరస్వతి తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్, అల్పాహారం పంపిణీ



**చిన్నంబావి, మే 21 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండలంలోని పెద్దమారూర్ గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను గురువారం సర్పంచ్ కేతపగ జయమ్మ లక్ష్మయ్య పరిశీలించారు. ఎండల తీవ్రత నేపథ్యంలో కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి కూలీకి ఉపాధి కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున కూలీలు ఉదయం వేళల్లోనే పనులకు హాజరై, 10 గంటల లోపే పనులు ముగించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పని జరిగే ప్రాంతాల్లో త్రాగునీటి సౌకర్యం తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో ఉపాధి హామీ పనుల్లో పాల్గొని పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కూలీలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన వసతులు కల్పించాలని, హాజరు వివరాలు, పనుల కొలతలు కచ్చితంగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. పని ప్రదేశాల్లో నీడ, త్రాగునీరు వంటి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బి.శ్రీనివాసులు, ఉపసర్పంచ్ నరేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమంతరావు, కే.లక్ష్మయ్య, కల్వకోలు ఉషెనయ్య, గడ్డం నరహరి, సురేందర్ నాయుడు, మూలే రామకృష్ణ, సురేష్, గడ్డం నరసింహ, మద్దిలేటి శివ, శివకృష్ణ, వెంకటేశ్వర్లు, నారాయణరావు, బత్తుల వెంకటరాముడు, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

17

# నాలుగు నెలల జీతాలు అడిగాడని ఉద్యోగం నుండి తొలగింపు

**-ప్రభుత్వం నుండి 9500 కార్మికులకు జీతం వస్తే 7500 మాత్రమే ఇస్తున్నరు**

**-మనస్థాపంతో పురుగుల మందు తాగిన గ్రామపంచాయతీ కార్మికుడు కొండాపురంలో కలకలం**

**-గ్రామ సెక్రెటరీ నీ గ్రామ సర్పంచిని వివిధ నుండి తొలగించాలని కలెక్టర్ నీ గ్రామస్తులు కోరుతున్నారు.**



కేటిదొడ్డి (ప్రజా జ్యోతి) మే 21:గద్వాల నియోజకవర్గం కేటుదొడ్డి మండలం కొండాపురం గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది.గత ఐదు సంవత్సరాలుగా గ్రామపంచాయతీ వర్కర్‌గా పనిచేస్తున్న రోడ్డు కింద రాజు అనే కార్మికుడు నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న జీతాలు ఇవ్వాలని గ్రామ కార్యదర్శినీ మరియు గ్రామ సర్పంచ్ పవన్ కుమార్‌ను పలుమార్లు కోరినట్లు సమాచారం.అయితే ఆయన అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం ఇవ్వకుండానే పనిలో నుండి రాజును తొలగించినట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.విధుల నుండి తొలగించడంతో తీవ్ర మనస్థాపానికి గురైన రాజు సోమవారం రోజు పురుగుల మందు తాగిఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు తెలిసింది.స్థానికులు వెంటనే స్పందించి అంబులెన్స్ ద్వారా గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అక్కడ పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్సకోసం కర్నూలు జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు సమాచారం.ఈ ఘటనపై గ్రామంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. కొండాపురం గ్రామ కార్యదర్శి,శంషాద్ బేగం గ్రామ సర్పంచ్ పవన్ కుమార్‌ల నిర్లక్ష్య వైఖరే ఈ ఘటనకు కారణమని కుటుంబీకులు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. గ్రామపంచాయతీలో అనేకమైన పనులు చేపించుకొని అతనికి రావలసినటువంటి జీతం 9,500 అయితే 7500 మాత్రమే వారికి ఇస్తున్నాడంతో మాకు వచ్చేది 9500 మనకు ఎందుకు తక్కువ ఇస్తున్నారు అని చెప్పేసి బాధితుడు గట్టిగా సర్పంచ్ నీ గ్రామ సెక్రెటరీనీ అడగడంతో ఎలాంటి సమాధానం ఇవ్వకుండా ఆ వ్యక్తిని విధుల నుండి తొలగించడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నిస్తున్నారు. ఆ వ్యక్తి ఏదైనా పని చేయకపోతే మీ మాట వినకపోతే మీకు వ్యతిరేకంగా ఉండి ఉంటే ఆ వ్యక్తితో మాట్లాడి నువ్వు కరెక్ట్ గా పని చెయ్ నీకు జీతం ఇస్తాము.మేము చెప్పినట్టు పని చేయకపోతే విధుల నుండి తొలగిస్తామని చెప్పాలి అంతేకానీ ఎలాంటి సమాధానం లేకుండా ఒక వ్యక్తి విధుల నుంచి ఎలా తొలగిస్తారుఅని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బాధితుని భార్య కూడా 4 సంవత్సరాలు క్రితం అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. ఇద్దరు కుమారులు ఉన్నారు కుటుంబానికి న్యాయం చేయాలని. పూర్తి స్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై జిల్లా కలెక్టర్,ఎంపీడీవో తక్షణ చర్యలు తీసుకోవాలని కుటుంబీకులు గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలి



**నారాయణపేట ప్రతినిధి మే 21 (ప్రజా జ్యోతి)**

నారాయణ పేట జిల్లా కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్ లో ఈ నెల 22 న ఉదయం 9:30 గంటలకు నిర్వహించే జిల్లా స్థాయి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్యశాఖ, పాడి పరిశ్రమ అభివృద్ధి, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి హాజరవుతున్నారనీ జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక తెలిపారు. జిల్లా స్థాయి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని విజయ వంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**గోపాల్ పేట, మే 21 (ప్రజాజ్యోతి):**

గోపాల్పేట మండలంలో పలువురు బాధిత కుటుంబాలను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గురువారం పరామర్శించారు. తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందిన ఆర్టీసీ డ్రైవర్ చంద్రశేఖర్ మృతదేహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఉద్యోగ సంబంధిత అవసరాల్లో తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అనంతరం గ్రామానికి చెందిన చెన్నూరు బుచ్చన్న పదవరోజు కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే ఇటీవల మరణించిన డీలర్ వెంకటయ్య తండ్రి మషన్న కుటుంబాన్ని కూడా కలిసి ఓదార్పు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాల్పేట మండల మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షుడు సత్యశీలరెడ్డి, వనపర్తి పట్టణ అధ్యక్షుడు శివన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## ‘జిల్లా పార్టీ అధ్యక్షులు గవి నోళ్ల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు చంద్రు ముదిరాజ్ పిలుపు”

**నారాయణపేట ప్రతినిధి మే 21 (ప్రజా జ్యోతి)**

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆధ్వర్యంలో ఏర్పాటైన తెలంగాణ రక్షణ సేన పార్టీకి జిల్లాలో అన్ని వర్గాల ప్రజల నుండి విశేష ఆదరణ లభిస్తోందన్నారు. మహిళలు, యువత, రైతులు, నిరుద్యోగులు, ఉద్యమకారులు పెద్ద ఎత్తున పార్టీ లో చేరుతున్నారని తెలిపారు. ఇప్పటికే జిల్లాలోని 28 గ్రామాల్లో పార్టీ కమిటీలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

ఈ నెల 20వ తేదీ నుండి వచ్చే నెల 20వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా గ్రామాలు, మండల కేంద్రాలు మరియు నాలుగు మున్సిపాలిటీల్లో జెండా ఆవిష్కరణ పండుగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

పార్టీ అధికారం లోకి వస్తే ప్రతి విద్యార్థికి ఉచిత విద్య, ప్రతి పేద కుటుంబానికి ఉచిత వైద్యం అందిస్తామని తెలిపారు. సామాజిక న్యాయం, రైతు సంక్షేమం కోసం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తామని, యువతకు నాలుగు లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. స్వయం ఉపాధి కోసం బ్యాంకులతో సంబంధం లేకుండా ప్రభుత్వమే రూ.20 కోట్ల వరకు రుణ సహాయం అందించే విధానాన్ని తీసుకువస్తామని పేర్కొన్నారు.

అలాగేనారాయణ పేట్ పట్టణ ములో ప్రభుత్వ ఆసుపత్రి లేనందునా ప్రజలు చాలా యిబ్బంది పడుతున్నారు కాబట్టి వెంటనే ఆసుపత్రి నిర్మాణం చెయ్యాలని మరియు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను కేవలం రెండు ఎకరాలకు మాత్రమే పరిమితం చేయడం రైతులకు అన్యాయం అని విమర్శించారు.



మిగిలిన ఎకరాలకు కూడా రైతు భరోసా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా చౌక్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించి, అనంతరం కలెక్టర్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో కొడంగల్ నియోజకవర్గం ౹=ా ఇంచార్జి నీలి జనార్దన్, కొత్త పల్లి మండలం అధ్యక్షులు శివ శంకర్, మరియు ఖాజీపూర్ వెంకటప్ప ఆశన్ పల్లి నారాయణ రెడ్డి విట్ల పూర్ భీంశప్ప లతో పాటు ఈ కార్యక్రమంలో ౹=ా జిల్లా నాయకులు , తదితరులు పాల్గొన్నారు

## ‘వృత్తి నైపుణ్యం భవిష్యత్తు నైపుణ్య సాధికారత’పై అవగాహన

**నారాయణపేట ప్రతినిధి మే 21 (ప్రజా జ్యోతి)**

యువజన క్రీడా వారోత్సవాల సందర్భంగా జిల్లాలోని యువ విద్యార్థులకు “వృత్తి నైపుణ్యం ఱ భవిష్యత్తు నైపుణ్య సాధికారత” పై అవగాహన కార్యక్రమం.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా యువజన మరియు క్రీడల శాఖ మరియు వారియర్ డిఫెన్స్ అకాడమీ నారాయణపేట్ వారి ఆధ్వర్యంలో “వృత్తి నైపుణ్యం ఱ భవిష్యత్తు నైపుణ్య సాధికారత” లో భాగంగా నేడు నారాయణపేట జిల్లాలోని శ్రీ వేద సరస్వతి జూనియర్ కళాశాల నందు 200 యువ విద్యార్థులకు అనుభవజ్ఞులైన మోటివేషనల్ స్పీకర్ శ్రీ శ్రీనివాసులు గారిచే వృత్తి నైపుణ్యం పట్ల అవగాహన కల్పించడం అయినది .ఈ కార్యక్రమం నందు డి వై ఎస్ ఓ శ్రీ ఎస్ వెంకటేష్, వారియర్ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ శ్రీ రవికుమార్ గౌడ్ గారు, శ్రీ వేద సరస్వతి కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీ భగవాన్ రెడ్డి గారు తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ విద్యాసంస్థలపై ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలి

**గద్వాల మే 21(ప్రజా జ్యోతి):**
జోగులాంబ గద్వాల జిల్లా డిస్ట్రిక్ట్ డైరెక్టర్ దానమ్మకు పీడీఎస్‌యూ నాయకులు గురువారం వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా పీడీఎస్‌యూ గద్వాల జిల్లా అధ్యక్షుడు హరీష్ మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలోని అనేక ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు.ముఖ్యంగా పేద,బడుగు,బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులే అధికంగా ఈ విద్యాసంస్థల్లో చదువుతున్నప్పటికీ,ప్రైవేట్ యాజమాన్యాలు తప్పుడు ప్రచారాలతో అడ్మిషన్లు చేపట్టి అనంతరం అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని విమర్శించారు.ఎన్నికల సమయంలో విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు.ప్రభుత్వ విద్యా సంస్థలను పరిరక్షించేందుకు చర్యలు తీసుకోకపోవడంతో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుందని అన్నారు.అదే సమయంలో ప్రైవేట్ విద్యాసంస్థలకు విచ్చలవిడిగా అనుమతులు మంజూరు చేస్తూ,వారికి అనుకూలంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు.విద్యార్థులకు అందించాల్సిన స్కాలర్‌షిప్,ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకపోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు.అనుమతులు లేకుండా కొనసాగుతున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై



వెంటనే చర్యలు తీసుకోవాలని,ప్రత్యేకంగా ఫీజు నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు హరీష్‌తో పాటు శ్రీకాంత్,వివేక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి చిన్నారిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి:ఎంఈఓ జి.సురేష్






**మల్దకల్ మే 21(ప్రజా జ్యోతి):**
మల్దకల్ మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో “ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం--2026” విజయవంతం చేయుటకు అంగన్‌వాడీ టీచర్లు,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి మండల విద్యాధికారి జి.సురేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపు,నాణ్యమైన విద్య అందించడం,ప్రతి చిన్నారిని పాఠశాలలో చేర్పించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.గ్రామ స్థాయిలో ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల విశిష్టతలను తల్లిదండ్రులకు వివరించాలని సూచించారు. అంగన్‌వాడీ సిబ్బంది,ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేసి బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రిజ్వానా,బజారన్న,మునెప్ప,లక్ష్మి పాల్గొన్నారు.అలాగే అంగన్‌వాడీ సిబ్బంది లక్ష్మీ,రంగమ్మ,మహేశ్వరమ్మ,నవీన,సురేఖ,పుష్పలత,సునీత హాజరయ్యారు.


## పెండింగ్‌లపై ఆగ్రహం..



**జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఆర్‌జేడీ సోమిరెడ్డి ఆకస్మిక తనిఖీ**
మహబూబ్‌నగర్, మే 21 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న ఫైళ్ల వ్యవహారంపై రీజినల్ జాయింట్ డైరెక్టర్ (ఆర్‌జేడీ) సోమిరెడ్డి గురువారం ఆకస్మికంగా విచారణ చేపట్టారు. ఇటీవల విద్యాశాఖలో పెండింగ్ పనులు, ఫైళ్ల నిల్వపై వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో ఆయన కార్యాలయాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. కార్యాలయంలో వివిధ విభాగాల్లో పెండింగ్‌లో ఉన్న ఫైళ్ల వివరాలను పరిశీలించిన ఆర్‌జేడీ సోమిరెడ్డి, పనుల పరిష్కారంలో జాప్యం ఎందుకు జరుగుతోందని అధికారులను ప్రశ్నించినట్లు సమాచారం. ముఖ్యంగా ఉపాధ్యాయుల సేవా అంశాలు, బిల్లులు, పదోన్నతులు, బదిలీలకు సంబంధించిన ఫైళ్ల పెండింగ్‌పై అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది.
అలాగే కార్యాలయ నిర్వహణ, హాజరు నమోదు, రికార్డుల నిర్వహణ తీరుపై కూడా ఆయన ఆరా తీశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పెండింగ్ ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పనుల్లో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించిన ఆర్‌జేడీ, విద్యాశాఖ కార్యాలయాల్లో పారదర్శకతతో పని చేయాలని సూచించారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న యువజన కాంగ్రెస్ నాయకులు

వడ్డేపల్లి మే 21(ప్రజా జ్యోతి):ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్.ఏ.సంపత్ కుమార్ ఆదేశాల మేరకు తెలంగాణ యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎస్.ఎస్.దీపక్ ప్రజ్ఞ వడ్డేపల్లి మండలం కొంకల గ్రామంలో నిర్వహించిన వివాహ వేడుకలో పాల్గొన్నారు.ఇంద్రమ్మ కమిటీ సభ్యులు పురుషోత్తం కుమారుడు రాంబాబు-జయంతి వివాహ వేడుకలకు హాజరైన ఆయన,నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అలంపూర్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్, జోగులాంబ గద్వాల జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ఎనుముల నాగరాజు,ఏపీఎం ఎల్లప్ప, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎల్లప్ప,యూత్ కాంగ్రెస్ వైస్ ప్రజావాణి ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి సిబ్బందికి శిక్షణప్రెసిడెంట్ మహేష్,రాజేష్,అజయ్ తదితర యువకులు పాల్గొన్నారు.



## కంప్యూటర్ ఆపరేటర్లు, జూనియర్ అసిస్టెంట్లకు శిక్షణ



మహబూబ్‌నగర్, మే 21 ( ప్రజా జ్యోతి బ్యూరో ) తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న జిల్లా, డివిజన్ స్థాయి ప్రజావాణిలో అందుతున్న ఫిర్యాదులను సత్వరంగా పరిష్కరించేందుకు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశాల మేరకు గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కంప్యూటర్ ఆపరేటర్లు, జూనియర్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని శాఖలతో పాటు ఎం.పి.డి.ఓ, తహసీల్దార్ కార్యాలయాల నుంచి ఒక్కో కంప్యూటర్ ఆపరేటర్, ఒక్కో జూనియర్ అసిస్టెంట్‌కు ప్రజావాణి సి.జి.జి పోర్టల్‌పై సమగ్ర శిక్షణ అందించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ, శిక్షణలో వివరించిన అంశాలను సిబ్బంది పూర్తిగా అవగాహన చేసుకొని, ఇచ్చిన సూచనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను 30 రోజుల్లోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రామ్‌రెడ్డి, జిల్లా పరిపాలన అధికారి సువర్ణరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభతోనే ఉన్నత శిఖరాలు చేరుకుంటారు

**-క్రికెట్ క్రీడా శిక్షకులు సతీష్,సుధాకర్**

నాగర్ కర్నూల్ : మే 21 (ప్రజా జ్యోతి)
క్రికెట్ క్రీడను క్రమశిక్షణ,పట్టుదలతో నేర్చుకొని ప్రతిభ కనబరిస్తే ఉన్నత శిఖరాలు చేరుకుంటారని క్రికెట్ క్రీడా శిక్షకులు సతీష్,సుధాకర్ లు అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఎంపికల ప్రక్రియను ప్రారంభించారు.ఈ సందర్బంగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు క్రికెట్ క్రీడా పట్ల మక్కువ ఉన్నవారు నిష్టతో క్రీడను నేర్చుకొని క్రమక్రమంగా ఉన్నత శిఖరాలు అందుకోవాలని సూచించారు.
మహబూబ్‌నగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ మార్గదర్శకత్వంలో నాగర్‌కర్నూల్ క్రికెట్ అకాడమీ గ్రౌండ్‌లో అండర్-14 మరియు అండర్-16 క్రికెట్ ఎంపికలు గురువారం విజయవంతంగా నిర్వహించబడ్డాయని మొత్తం 120 మంది యువ క్రికెటర్లు ఈ ఎంపిక ప్రక్రియలో పాల్గొని,ప్రతిభ, అంకితభావం ఉత్సాహ ప్రదర్శించారు.కోచ్‌లుసతీష్,సుధాకర్ సెలెక్టర్లు,క్రికెట్అసోసియేషన్ పెద్దలు,క్రీడా కారులుసహకారంతో ఈ ఎంపికలు సజావుగా నిర్వహించబడ్డాయని నిర్వాహకులు తెలిపారు.



## రాజీవ్ గాంధీ వర్ధంతి

**వడ్డేపల్లి మే 21(ప్రజా జ్యోతి):**
అలంపూర్ మాజీ శాసనసభ్యులు,ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్.ఏ.సంపత్ కుమార్ ఆదేశాల మేరకు గురువారం శాంతినగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అలంపూర్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్ మాట్లాడుతూ,భారతదేశాన్ని ఆధునిక సాంకేతిక దిశగా నడిపించిన దూరదృష్టి నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బంగారు రామకృష్ణారెడ్డి,టౌన్ అధ్యక్షుడు చిన్ని బాబు,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ఎనుముల నాగరాజు,రిటైర్డ్ హెచ్‌ఎం రామ్మోహన్,దేవేంద్ర,నవాజ్,సురేష్ తదితర కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,శ్రేయోభిలాషులు పాల్గొన్నారు

